**మీకు తెలుసా?**

### ఐటీ ట్రిపుల్

| 2014లో | 2022-23 నాటికి |
|---|---|
| ఐటీ ఎగుమతులు రూ.57,258 కోట్లు | ఐటీ ఎగుమతులు రూ.2,41,275 కోట్లు |
| ఐటీ ఉద్యోగాలు 3,23,039 | ఐటీ ఉద్యోగాలు 9,05,715 |



## యార్కర్



### పప్పు కాదు ముద్దపప్పు!

*అరేయ్ రాహుల్ గాంధీని*
*పప్పు అని అన్నం కానీ*
*మస్త్ హుషారైంద్రా..*

*ఏడ హుషారైంద్ర వారీ*
*హుషారోడైతే*
*మంథనికాడ మీటింగ్ పెట్టి*
*నాలుగడుగుల దూరంల ఉన్న*
*మాజీ ప్రధాని పీవీ విగ్రహానికి*
*దండం పెట్టడా?*
*తెలంగాణ నుంచి కాంగ్రెస్*
*తరఫున*
*ప్రధానిగా పనిచేసి దేశానికే*
*వన్నెతెచ్చిన*
*మహనీయుడిని పట్టించుకోడా?*
*పీవీకి మొక్కితే పార్టీకి ప్రజల్లో*
*కాస్తయినా విశ్వసనీయత*
*కలుగుతుందని..*
*నాలుగు ఓట్లు రాల్తయన్న*
*సోయిగూడ లేకపాయె*
*50 ఏండ్లు దాటిన ఆ*
*యువనేతకు!*

*ఇక కులగణన అని ఓ రాగం*
*ఎత్తుకున్నడు..*
*2011లో కులగణనను ఆపిందే*
*కాంగ్రెస్*
*అనే విషయం ఈ పప్పు భాయ్‌కి*
*తెలుసో లేదో?*

*ఇక 2015లో కర్ణాటకలో ఆ పార్టీ*
*చేసిన కులగణన*
*ఇప్పటికీ బయటకు రాలే..*
*ఇప్పుడు అక్కడ వాళ్లదే*
*సర్కారున్నది..*
*ఇవ్వేం తెల్వకుంట ఏది*
*పడితే అది మాట్లాడుతుండు*
*ఉడికీ ఉడకని పప్పు!!*

*ఇప్పుడు చెప్పు*
*ఎవరో రాసిచ్చిన స్క్రిప్టు*
*చదివిన రాహుల్‌గాంధీ*
*లీడరా... రీడరా?*

*అవునురా నువ్వు చెప్పింది నిజమే*
*గిన్నేండ్లు రాజకీయంల ఉన్నా*
*గాయినకు సున్నమేందో..*
*కాసేందో*
*తేడా తెలుస్తలేదు..*
*అంటే దేశంల కాంగ్రెస్*
*బతికి బట్టకట్టుడు కష్టమే*
*అనిపిస్తున్నది నీ మాటలు*
*వింటుంటే!!*

**- రాజు అతికం**
**9440012834**

### వెలుగుల రేడు



*చీకటి రోజులు మళ్లీ వద్దు*
*వెలుగుల రేడే మనకు ముద్దు*
*ఉద్యమ నేతకు జైకొట్టు*
*మైకాసురులను తరిమి కొట్టు*

**- ఆన**

**మధ్యప్రదేశ్‌లో 21 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశారు.**
**ఒక్కరోజులోనే అనుకుంటే పొరపాటే...**
**మూడేండ్ల వ్యవధిలో చేపట్టిన నియామకాల సంఖ్య అది!**
**బీజేపీ సర్కారు నిర్వాకమిది!!**
**కాంగ్రెస్‌పాలిత రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, హిమాచల్, కర్ణాటక**
**రాష్ట్రాల్లోనూ నిరుద్యోగం తాండవిస్తున్నది.**
**అయితే, గంటకు రెండు ప్రభుత్వ ఉద్యోగాల చొప్పున..**
**గడిచిన తొమ్మిదిన్నరేండ్లలో కేసీఆర్ సర్కారు**
**ఏకంగా 1.6 లక్షల సర్కారీ కొలువులను**
**భర్తీ చేసిన విషయం మీకు తెలుసా?**
**ప్రభుత్వోద్యోగ కల్పనలో దేశ సగటుతో పోలిస్తే,**
**ఇది 10 రెట్లు ఎక్కువ.**

# 2,32,308

**బిగ్ స్టోరీ**

## ఇవీ తెలంగాణ కొత్త కొలువులు

| 2004 నుంచి 2014 వరకు భర్తీ చేసినవి కేవలం | అందులో తెలంగాణ పది జిల్లాల వాటా కేవలం | 2014-23 మధ్య నోటిఫికేషన్ జారీ అయినవి | ఇప్పటి వరకు భర్తీ చేసినవి | కాంగ్రెస్‌తో పోలిస్తే బీఆర్ఎస్ భర్తీ చేసినవి |
|---|---|---|---|---|
| 24,086 | 10,080 | 2,02,735 | 1,60,083 | 1,35,997 అధికం |

- **సమైక్య కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కలగా కొలువుల భర్తీ**
- **రాష్ట్రమొస్తే ఏమొస్తది అన్నోళ్లకు 'జాబ్.. జవాబ్'**

... సూర్యకిరణ్ తోగటి

ముఖ్యమంత్రి కల్లకుంట్ల చంద్రశేఖర్ రావు మొక్కవోని దీక్ష, కార్యదక్షత, విజనరీతో తెలంగాణ అన్నింటా అగ్రగామిగా అవతరించింది. ప్రత్యేకించి.. ఉద్యోగాల భర్తీలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్‌గా నిలిచింది. గత ప్రభుత్వాలు అనుసరించిన విధానాల్లోని లోపాలను సవరిస్తూ కొంగొత్త పద్ధతులకు శ్రీకారం చుట్టింది. తెలంగాణ యువతకే 95 శాతం ఉద్యోగాలు దక్కేలా ఏడు జోన్లు, రెండు మల్టీజోన్లను రూపొందించింది. 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఏర్పడగా ఆ ఏడాదంతా ఉద్యోగ కల్పన, భవిష్యత్తు ప్రణాళిక, టీఎస్‌పీఎస్సీ ఏర్పాటు తదితర అంశాలపై శ్రద్ధ వహించింది. ఉద్యోగాల భర్తీతోపాటు కొత్త ఉద్యోగాల సృష్టిపై దృష్టి కేంద్రీకరించింది. ఒకవైపు ప్రైవేటు రంగంలో 17 లక్షల ఉద్యోగాలను సృష్టిస్తూనే మరోవైపు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీపై దృష్టి సారించింది.

### పదేండ్లలోనే 1,60,083 ఉద్యోగాలు

'తెలంగాణ వస్తే ఏమొస్తది' అన్నోళ్లకు పదేండ్లలోనే సమాధానం దొరికింది. తెలంగాణ వస్తే 'మా కొలువులు మాకే వస్తాయి' అనేది రుజువయింది. స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత.. తొమ్మిదిన్నరేండ్లలోనే 2,32,308 ఉద్యోగాలకు రాష్ట్ర ఆర్థికశాఖ అనుమతి ఇచ్చింది. అందులో నియామక సంస్థలు 27 శాఖల్లో 2,02,735 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఇచ్చాయి.



ఉద్యోగ నియామక పత్రాలతో వీఆర్ఏలు (ఫైల్)

ఇప్పటివరకు 1,60,083 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తయింది. మరో 42,652 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కొనసాగుతున్నది. ఎన్నికల నోటిఫికేషన్ రాకుంటే.. అవి కూడా ఇప్పటికే పూర్తయిపోయేవి! అయితే.. ప్రతిపక్షాలు మాత్రం నిజాన్ని సమాధి చేసి అసత్యాలను ప్రచారం చేస్తున్నాయి. తెలంగాణలో ఉద్యోగాల భర్తీనే జరగలేదని పచ్చి అబద్ధాలు ఆడేస్తున్నాయి. ప్రత్యేకించి.. ఉద్యోగాల భర్తీపై కాంగ్రెస్, బీజేపీ నానా యాగీ చేస్తున్నాయి. అయితే, ఆ పార్టీలు స్వార్థ రాజకీయమనే రొంపిలోంచి బయటికి వస్తే అసలు విషయం అర్థమవుతుంది. దేశంలో అతితక్కువ సమయంలో ఎక్కువ ఉద్యోగాలు భర్తీ చేసిన రాష్ట్రం తెలంగాణ. గత పదేండ్ల సగటును పరిశీలిస్తే కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాలు తెలంగాణ దరిదాపుల్లో కూడా లేవు.

### కాంగ్రెస్ పాలనలో ఏడాదికి 1008 ఉద్యోగాలే..

2004 నుంచి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉన్నది. ఆ కాలంలో భర్తీ చేసిన మొత్తం ప్రభుత్వ ఉద్యోగాలు 24,086. ఇందులో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడడం.. ఉద్యోగాల భర్తీ డిమాండ్ ఎక్కువగా ఉండడంతో చివరి రెండేండ్లలో భర్తీ చేసినవే సుమారు 10 వేలు. ఇక.. ఉమ్మడి రాష్ట్రంలోని 23 జిల్లాల్లో తెలంగాణ పది జిల్లాల వాటా 42 శాతం. ఆ లెక్కన పదేండ్లలో మనకు దక్కిన ఉద్యోగాలు 10,080. అంటే.. కాంగ్రెస్ భర్తీ చేసిన ఉద్యోగాలు ఏడాదికి 1,008 మాత్రమే.

### కేసీఆర్ సారథ్యంలో ఏడాదికి 16,008 ఉద్యోగాలు..

2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది. తొలి అసెంబ్లీ సమావేశాల్లో సీఎం కేసీఆర్ లక్ష ఉద్యోగాల భర్తీకి హామీ ఇచ్చారు. అన్నట్టుగానే శరవేగంగా భర్తీ ప్రక్రియను చేపట్టారు. పదేండ్లలో 27 ప్రభుత్వ శాఖల్లో 1,60,083 ఉద్యోగాలు భర్తీ చేశారు. గత కాంగ్రెస్ పాలనతో పోలిస్తే బీఆర్ఎస్ హయాంలో భర్తీ చేసిన ఉద్యోగాలు 1,35,997 ఎక్కువ. కాంగ్రెస్ ఏడాదికి 1,008 ఉద్యోగాలు భర్తీ చేస్తే.. బీఆర్ఎస్ పాలనా కాలంలో ఏడాదికి 16,008 ఉద్యోగాలు భర్తీ చేసింది. ఇది.. దేశంలో హయ్యెస్ట్ రికార్డు.



జీహెచ్ఎంసీలో జాబ్ సాధించిన రజినికి అభినందనలు తెలిపిన మంత్రి కేటీఆర్ (ఫైల్)

### నియామక సంస్థల వారీగా ఉద్యోగాల భర్తీ...

| నియామక సంస్థ | ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చినవి | నోటిఫికేషన్ ఇచ్చినవి | భర్తీ చేసినవి | ప్రాసెస్‌లో ఉన్నవి |
|---|---|---|---|---|
| టీఎస్‌పీఎస్సీ | 60,918 | 54,015 | 35,250 | 18,765 |
| టీఎస్ఎల్‌పీఆర్బీ | 50,425 | 48,247 | 47,068 | 1,179 |
| టీఆర్ఈఐఆర్బీ | 17,631 | 12,904 | 3,694 | 9,210 |
| ఎమ్‌హెచ్ఎస్ఆర్బీ | 14,283 | 9,684 | 2,047 | 7,637 |
| డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ | 34,100 | 28,534 | 22,892 | 5,642 |
| యూనివర్సిటీ కామన్ బోర్డ్ | 105 | (-) | (-) | (-) |
| ఇతర సంస్థలు | 54,846 | 49,351 | 49,132 | 219 |
| మొత్తం | 2,32,308 | 2,02,735 | 1,60,083 | 42,652 |



ఉద్యోగ నియామక పత్రాలతో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు (ఫైల్)



పోలీస్ రిక్రూట్‌మెంట్



ఈజీఎస్‌లో కంప్యూటర్ ఆపరేటర్‌గా..



కారుణ్య నియామకం (ఫైల్)

### శాఖల వారీగా భర్తీలు ఇలా...

| ప్రభుత్వ శాఖ | ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చినవి | నోటిఫికేషన్ ఇచ్చినవి | భర్తీ చేసినవి | ప్రాసెస్‌లో ఉన్నవి |
|---|---|---|---|---|
| అగ్రికల్చర్ | 6,058 | 5,647 | 5,303 | 344 |
| వెటర్నరీ, డెయిరీ, ఫిషరీస్ | 1,711 | 1,324 | 1,135 | 189 |
| బీసీ వెల్ఫేర్ | 11,090 | 8,709 | 2,552 | 5,957 |
| విద్యుత్ శాఖ | 60,108 | 52,547 | 52,324 | 223 |
| పర్యావరణం, అటవీ శాఖ | 3,853 | 22,09 | 2,152 | 57 |
| ఆర్థిక శాఖ | 1,165 | 1,151 | 28 | 1,126 |
| జీఏడీ | 626 | 435 | 219 | 216 |
| వైద్యారోగ్య శాఖ | 23,176 | 16,712 | 8,132 | 8,580 |
| ఉన్నత విద్యాశాఖ | 4,336 | 3,246 | 0 | 3,246 |
| హోంశాఖ | 50,590 | 48,320 | 46,850 | 1,470 |
| ఇండస్ట్రీస్ | 96 | 90 | 20 | 70 |
| ఇరిగేషన్ | 2,300 | 2,162 | 895 | 1,267 |
| కార్మిక శాఖ | 514 | 235 | 55 | 180 |
| న్యాయ శాఖ | 18 | 19 | 12 | 7 |
| అసెంబ్లీ | 15 | 15 | 0 | 15 |
| మైనార్టీ | 5,839 | 5,549 | 3,745 | 1,804 |
| మున్సిపల్ శాఖ | 5,735 | 5,231 | 1,957 | 3,274 |
| పంచాయతీ రాజ్ | 11,978 | 11,794 | 10,763 | 1,031 |
| ప్లానింగ్ | 580 | 479 | 474 | 5 |
| రెవెన్యూ | 6,669 | 6,106 | 3,543 | 2,563 |
| ఎస్సీ వెల్ఫేర్ | 7,456 | 6,575 | 3,770 | 2,805 |
| పాఠశాల విద్య | 16,271 | 14,513 | 9,143 | 5,370 |
| ఎస్టీ వెల్ఫేర్ | 2,399 | 3,114 | 1,537 | 1,577 |
| ఉమెన్, చైల్డ్ వెల్ఫేర్ | 998 | 915 | 147 | 768 |
| సివిల్ సప్లయిస్ | 88 | 88 | 0 | 88 |
| టూరిజం, కల్చరల్ | 60 | 18 | 0 | 18 |
| రవాణా శాఖ | 6,579 | 5,732 | 5,327 | 405 |
| మొత్తం | 2,32,308 | 2,02,735 | 1,60,083 | 42,652 |

### కాంగ్రెస్‌తో పోలిస్తే 16 రెట్లు ఎక్కువ...

తెలంగాణ ఆవిర్భావం కంటే ముందు రాష్ట్రంలో అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీ. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భర్తీ చేసిన ఉద్యోగాలు 24,086 మాత్రమే. అందులో తెలంగాణ 10 జిల్లాల వాటా 42 శాతం అనుకుంటే.. మనకు దక్కినవి కేవలం 10,080 ఉద్యోగాలే. అదే.. తెలంగాణ ఏర్పడిన తర్వాత.. అంటే 2014 నుంచి 2023 వరకు రాష్ట్రంలో భర్తీ చేసిన ఉద్యోగాల సంఖ్య అక్షరాలా 1,60,083. ఈ లెక్కన తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటితో పోలిస్తే బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 16 రెట్లు ఎక్కువ ఉద్యోగాలు భర్తీ చేసింది. ఒక్క టీఎస్‌పీఎస్సీతో పోల్చినా సరే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ భర్తీ చేసిన మొత్తం ఉద్యోగాలు తక్కువే. పదేండ్లలో కాంగ్రెస్ 24,086 ఉద్యోగాలను భర్తీ చేస్తే టీఎస్‌పీఎస్సీ మాత్రమే 35,250 ఉద్యోగాలు భర్తీ చేసింది. మరో 18,765 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కొనసాగుతున్నది. ఇక.. కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో ఏడాదికి సగటున 1,008 ఉద్యోగాలు భర్తీ చేస్తే.. బీఆర్ఎస్ పాలనలో 2014 తర్వాత ఏడాదికి సగటున 16,008 ఉద్యోగాలను భర్తీ చేసింది. ఏ లెక్కన తీసుకున్నా బీఆర్ఎస్ భర్తీ చేసిన ఉద్యోగాలతో పోలిస్తే కాంగ్రెస్ భర్తీ చేసిన ఉద్యోగాలు దరిదాపుల్లో కూడా ఉండవు. కానీ కండ్లు లేని కాంగ్రెస్ కబోదులు మాత్రం నోట్లో నరం లేని నాలుకతో పచ్చి అబద్ధాలు వల్లె వేస్తున్నారు. తెలంగాణ సమాజాన్ని పక్కదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారు.

# జనం గుండెల్లో స్థానం పదిలం

**గెలుపు గుర్రాలు.. గెలిచిన తీరాలు • రెండు, మూడు చోట్ల ఎమ్మెల్యేగా గెలిచిన నేతలు**

రాజకీయాల్లో పరిచయాలే పెట్టుబడి. ఎన్నో ఏండ్లు కష్టపడితేనే రాజకీయాల్లో ఎదిగేది. అన్నీ అనుకూలిస్తే ఎమ్మెల్యే కావొచ్చు. పరిచయాల్ని నిలబెట్టుకున్నంత కాలం లీడర్‌గా నిలదొక్కుకోవచ్చు. ఎన్నికల్లో నిలబడొచ్చు. అన్నీ కలిసొస్తే గెలవొచ్చు. అందుకే కొంతమంది లీడర్లు ఉన్న చోటనే ఉండిపోతారు. కొత్త చోటికి పోవాలంటే భయపడతారు. కానీ, కొందరే ఉంటారు. ఎక్కడైనా, ఎప్పుడైనా నేను రె'ఢీ' అంటారు. నియోజకవర్గం ఏదైనా గెలుపు మాదేనని చాటుకుంటారు. అలాంటి మడమ తిప్పని నేతలు చరిత్రలోనే కాదు సమకాలీన రాజకీయాల్లోనూ ఉన్నారు.

### కొప్పుల ఈశ్వర్

మంత్రి కొప్పుల ఈశ్వర్ శాసన సభకు 2009 నుంచి ధర్మపురి (ఎస్సీ) నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అంతకు ముందు మేడారం (ఎస్సీ) నుంచి ప్రాతినిధ్యం వహించారు. 2004, 2008 (ఉప ఎన్నిక)లో మేడారంలో గెలుపొందారు. ధర్మపురి (ఎస్సీ)లో పోటీ చేశారు. 2009 నుంచి నాలుగు సార్లు జరిగిన సార్వత్రిక, ఉప ఎన్నికల్లో ఓటమే చవిచూడలేదు. ఆరుసార్లు విజయం సాధించిన ఈశ్వర్ ఏడోసారి విజయం కోసం ధర్మపురిలో మళ్లీ బరిలోకి దిగారు.

### కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు

కేసీఆర్ 1985 సార్వత్రిక ఎన్నికల్లో సిద్దిపేట నుంచి ఎమ్మెల్యేగా తొలి విజయం సాధించారు. 1989, 1994, 1999 సార్వత్రిక ఎన్నికల్లో వరుసగా విజయం సాధించారు. 2001 (ఉప ఎన్నిక) ఆ తర్వాత 2004 ఎన్నికల్లో గెలిచారు. 2014 గజ్వేల్ నుంచి పోటీ చేసి సీఎం అయ్యారు. 2018లోనూ గజ్వేల్ నుంచే గెలిచారు. మూడోసారీ అక్కడే పోటీ చేస్తున్నారు. గజ్వేల్‌లో మూడో సారి గెలిస్తే రెండు నియోజకవర్గాల్లో హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా రికార్డు సొంతమవుతుంది. కామారెడ్డి నియోజక వర్గంలోనూ ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. కామారెడ్డిలో గెలిచి, అక్కడి నుంచే ప్రాతినిధ్యం వహిస్తే మూడు శాసన సభా నియోజక వర్గాల నుంచి శాసన సభలో ప్రాతినిధ్యం వహించిన నేతల జాబితాలో కేసీఆర్ పేరు చేరుతుంది.

### ఎర్రబెల్లి దయాకర్ రావు

ఎన్నికల రాజకీయాల్లో సుదీర్ఘకాలం ప్రాతినిధ్యం నిలబెట్టుకోవడం కత్తి మీద సామే! మార్పు మంచికేనని అధికార పార్టీలను మార్చే పరిస్థితుల్లో ఎదురుగాలికి నిలిచి గెలిచేవారుంటారు. అనుకూల పవనాలను, ఎదురు గాలుల్లోనూ ఎదురేలేని గెలుపు సాధించిన వాళ్లలో ఎర్రబెల్లి దయాకర్ రావు ఒకరు. ఆయన మొదట వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి 1994, 1999, 2004 ఎన్నికల్లో మూడుసార్లు విజయం సాధించారు. ఆ తర్వాత పాలకుర్తి నియోజకవర్గం నుంచి 2009, 2014, 2018 ఎన్నికల్లో వరుసగా విజయం సాధించి రెండు నియోజకవర్గాల నుంచి హ్యాట్రిక్ సాధించిన నేతగా రికార్డు నెలకొల్పారు ఎర్రబెల్లి.

### సబితా ఇంద్రారెడ్డి

విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఇప్పుడు చేవెళ్ల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అంతకుముందు మహేశ్వరం నియోజక వర్గంలో 2009, 2018 ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందారు. 2000 (ఉప ఎన్నిక), 2004 సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించారు. అయిదో విజయం కోసం ఇప్పుడు మహేశ్వరంలో పోటీపడుతున్నారు.

### బాజిరెడ్డి గోవర్ధన్

ఒకటి కాదు, రెండు కాదు, ముచ్చటగా మూడు అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసి, గెలుపొందారు బాజిరెడ్డి గోవర్ధన్. ఆర్మూర్ నుంచి 1999లో గెలుపొందారు. 2004లో బాన్సువాడలో.. 2014, 2018 ఎన్నిక ల్లో నిజామాబాద్ రూరల్ నుంచి గెలుపొందారు. హ్యాట్రిక్ కోసం పోటీ పడుతున్నారు.

### తలసాని శ్రీనివాస్ యాదవ్

తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రస్తుతం సనత్ నగర్ నియోజక వర్గంలో హ్యాట్రిక్ కోసం పోటీ పడుతున్నారు. 2014, 2018లో ఎమ్మెల్యేగా గెలిచి, కేసీఆర్ మంత్రి వర్గంలో స్థానం సంపాదించారు. అంతకుముందు సికింద్రాబాద్ అసెంబ్లీ స్థానంలో ఎమ్మెల్యేగా మూడు సార్లు విజయం సాధించారు.


### దానం నాగేందర్

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మొదట ఆసిఫ్‌నగర్ ఎమ్మెల్యేగా అసెంబ్లీలో అడుగుపెట్టారు. 1994, 1999, 2004 సార్వత్రిక ఎన్నికల్లో గెలిచి, అక్కడ హ్యాట్రిక్ సాధించారు. ఆ తర్వాత ఖైరతాబాద్ నియోజకవర్గంలో 2009 ఎన్నికల్లో గెలుపొందారు. 2018లోనూ గెలుపొందారు.









### సండ్ర వెంకట వీరయ్య

సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య 1994లో పాలేరు నుంచి గెలుపొందారు. ఆ తర్వాత 2009, 2014, 2018 ఎన్నికల్లో గెలిచి హ్యాట్రిక్ విజయం సాధించారు. ప్రస్తుతం మళ్లీ అదే స్థానం నుంచి పోటీ చేస్తున్నారు.

### మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం శాసన సభా స్థానం నుంచి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధించారు. తర్వాత 2004 ఎన్నికల్లో మలక్‌పేట నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత 2009, 2014, 2018 ఎన్నికల్లో మంచిరెడ్డి కిషన్‌రెడ్డి వరుసగా విజయాలు సాధించారు.

### పద్మాదేవేందర్ రెడ్డి

మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి 2004లో ఉమ్మడి మెదక్ జిల్లాలోని రామాయంపేట నియోజక వర్గంలో గెలిచారు. ఆ తర్వాత నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణలో రామాయంపేట నియోజకవర్గం రద్దయింది. అప్పటి నుంచి మెదక్ నియోజక వర్గంలో ఆమె పోటీ చేసి గెలుపు సాధించారు. 2014, 2018 ఎన్నికల్లో విజయం సాధించిన ఆమె ఇప్పుడు హ్యాట్రిక్ విజయం కోసం బరిలోకి దిగుతున్నారు.

... కొంటు మల్లేశం